www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 3 జనవరి 2024
5
అన్నమయ్య



టిడిపిలో 200 మంది చేరిక

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లి మాజీ ఎమ్మెల్యే ఎం.షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో మంగళవారం 200 మంది ప్రజలు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. మంగళవారం తన పార్టీ కార్యాలయంలో జరిగిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని చీకలిగుట్ట, అనపగుట్ట, సమీప ప్రాంతాలలోని ప్రజలు 200 మంది ప్రజలు టిడిపిలో చేరడం శుభ పరిణామని పేర్కొన్నారు. రాబోయే ప్రభుత్వం తెలుగుదేశం పార్టీదేనన్నారు. ఇది గుర్తించిన ప్రజలు నేడు తన ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టిడిపి కండువాలు వేసుకుంటున్న ప్రజలు

దున్నపోతుకు వినతులు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 22వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు. దున్నపోతులకు వినతిపత్రాలు సమర్పిస్తూ తమ నిరసనను తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.



మదనపల్లె : దున్నపోతుకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి – రాయచోటి టౌన్

సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె ఆపే ప్రసక్తే లేదని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొమ్మరాజు భాగ్యలక్ష్మి ప్రాజెక్టు అధ్యక్షులు వి.సిద్దమ్మలు, మండల కార్యదర్శి ఎ.అరుణ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రాయచోటి, చిన్నమండెం మండలాల్లో దున్నపోతులకు సమ్మె డిమాండ్లు నెరవేరేలా ప్రభుత్వానికి బుద్ధి రావాలని వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె 22వ రోజుకు చేరిందని, అయినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర విషయాల్లో ప్రభుత్వం నోరు మెదపలేదన్నారు. గతంలో జరిగిన చర్చల్లో మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తామని అంగీకరించారు, ఇప్పటి వరకు దీనికి సంబంధించిన జిఒ ఇవ్వలేదన్నారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు విజయమ్మ, రామలక్ష్మమ్మ, నాగమణి, అరుణ, మస్తాన్ బి, సుమలత, వనజ, ప్రవీణ, సబీనా, రమీజా, ఆంధ్రమ్మ పాల్గొన్నారు. **సుండుపల్లె:** సమస్యలు పరిష్కరించాలని దున్నపోతుకు అంగన్వాడీలు వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా కన్వీనర్ నాగశ్వేత, అంగన్వాడీలు సుజాత, రజని, రామతులసమ్మ, లోకేశ్వరి, విజయ, సంధ్య, రేణుక, అనురాధ, రమణకుమారి, తులసి,విజయ కుమారి, స్వర్ణకుమారి, పద్మావతమ్మ, సుజాత, భారతి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **సంబేపల్లె :** మండలంలోని అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని దున్నపోతుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జానకమ్మ, సరస్వతి, సుజాత, అంజనమ్మ, సులోచన, రెడ్డమ్మ, ప్రసన్న కుమారి పాల్గొన్నారు. **వీరబల్లి :** అంగన్వాడీలు దున్నపోతుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సిఐటియు అనుబంధం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.కొత్తకోట : అంగన్వాడీల సమ్మె కొనసాగుతోంది. దండాలు పెడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. **రైల్వేకోడూరు :** అంగన్వాడీలు దున్నపోతుకు పూలమాల వేసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి.జాన ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జయరాం, ఓబులవారిపల్లె రైతు సంఘం నాయకులు శివకుమార్, వర్కర్స్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మి, ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు, వనజ కుమారి, అధ్యక్షులు, శ్రీదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాధా కుమారి, మండల కార్యదర్శి జి.పద్మావతి, వెన్నెల, దుర్గ, శోభ, లీలావతి, జయకుమారి, సుజాత, మునీంద్ర, ఈశ్వరమ్మ, కుమారి, నాగరాణి, వాణి, స్వర్ణలత, గీత, సురేఖ, కళ, రెడ్డమ్మ, రోజా, చెంచులక్ష్మి, బేబీ, సునీత, ఎఐటీయుసి నాయకులు సరోజ నిర్మల నాగమణి పాల్గొన్నారు. **మదనపల్లి:** స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద దున్నపోతుకు వినతిపత్రాన్నిచ్చి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, హరింద్రనాథ్ శర్మ, నాయకులు మధురవాణి, రాజేశ్వరి, గౌరి, కరుణ, స్వారూపా, భూకైలేశ్వరి, అమ్మాజీ, విజయ, అభిరున్నీసా, బాగ్యా, గీత సుజని, శ్రీవాణి, ఈశ్వరి పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** అంగన్వాడీలు దున్నపోతుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షులు సుకుమారి, కార్యదర్శి ఓబులమ్మ, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బి.కొత్తకోట : దండాలు పెడుతూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు



రాయచోటి : దున్నపోతుకు వినతిపత్రం ఇస్తున్న అంగన్వాడీలు

లక్ష్యాలను పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో తప్పులు లేని స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించడమే మనందరి లక్ష్యం మనసులో ఓటర్ జాబితాలోని తప్పొప్పులను పూర్తిగా పరిష్కరించాలని ఇందులో భాగంగా బాధ్యతగా విధులు నిర్వహించాలని బిఎల్ఓలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గిరీష నియోజకవర్గ ఇఆర్ఓలు, తహశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లాకు సంబంధించి తుది ఓటరు జాబితా రూపకల్పన, రెవెన్యూ అంశాలపై నియోజకవర్గ ఇఆర్ఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి బిఎల్ఓలను కార్యాలయానికి పిలిపించుకొని వారి లాగిన్లో పెండింగ్లో ఉన్న వాటిని వెంటనే క్లియర్ చేయించాలని ఇఆర్ఓలను సూచించారు. పెండింగ్లో ఉన్న బిఎల్ఓ వారిగా పరిశీలించి సరిగా విధులు నిర్వహించని వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆయా లాగిన్లలో జనరేట్ అయిన ఫామ్ 7, 8 లను వెంటనే అప్రూవ్ చేయాలన్నారు. పిఎస్ఇ, డిఎస్ఇ అంశంలో ఏడు, 15, 30 రోజులు పైబడిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా మండలాలలో ఫామ్ 6 లో వచ్చిన దరఖాస్తులు, పరిష్కారం, పెండింగ్లపై ఆర్డీఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. జిల్లా ఎన్నికల నిర్వహణ ప్రణాళికను వెంటనే రూపొందించాలని పేర్కొన్నారు. మండలాల వారిగా కూడా ఎన్నికల నిర్వహణ ప్రణాళికను రూపొందించి శుక్రవారం లోపు జిల్లా కేంద్రానికి పంపాలన్నారు. బిఎల్ఓల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని పేర్కొన్నారు. ఎన్నికల సంసిద్ధతలో భాగంగా ఆయా అంశాలకు సంబంధించి మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలన్నారు. రెవెన్యూ అంశంలో భాగంగా ఉత్తర్వులు జారీ చేసిన అసైన్మెంట్ భూముల డిజిటల్ సిగ్నేచర్ వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. అసైన్మెంట్ భూముల రీ వెరిఫికేషన్ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, చుక్కల, ఇనాం భూముల అంశంలో మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్‌డిఒలు రంగస్వామి, రామకృష్ణారెడ్డి, మురళీ, నియోజకవర్గ ఇఆర్ఒలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.



ఆర్‌డిఒ కార్యాలయంలో ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్

మెడకు ఉరితాళ్లతో కార్మికుల నిరసన

- డప్పులు వాయిస్తూ వినూత్న ప్రదర్శన
- 8వ రోజూ కొనసాగిన సమ్మె



రాజంపేట : మెడకు ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి - రాయచోటిటౌన్

పాదయాత్రలోనూ, అసెంబ్లీలోనూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్మికుల సమ్మె 8వ రోజుకు చేరింది. యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం. చెన్నయ్య సి. రాంబాబు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు డప్పు చేత బట్టి మున్సిపల్ కార్యాలయం నుంచి వైఎస్ఆర్ సర్కిల్, గాలివీడు రోడ్డు మీదుగా కంసల వీధి, ఠాణా బంగ్లా మీదుగా మున్సిపల్ కార్యాలయం వద్దరు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా మున్సిపల్ ఉద్యోగుల, కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ పెద్దలకు అభ్యర్థించి, వినతులు సమర్పించినా పరిష్కారం కానందున విసిగి వేసారిన కార్మికులు సమ్మె బాట పట్టాల్సి వచ్చిందని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా ఒక సంవత్సరం ఓపిక పట్టండి మన ప్రభుత్వం వచ్చిన 6 నెలల లోపే కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేస్తామని, పనికి వేతనం చెల్లిస్తామని చెప్పిన మాటను గాలికి వదిలేశారని వాపోయారు. కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జిఒ 30 ప్రకారం పంపు ఆపరేటర్లు, అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ వర్కర్స్, వర్క్ ఇన్స్పెక్టర్లు కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, ఆఫీసు నిర్వహణ కార్మికులకు వేతనాలు పెంచుతామని మూడేళ్లుగా హామీలతోనే సరిపెడుతున్నారని విమర్శించారు. మున్సిపల్ కార్మికులు 10-15 ఏళ్లుగా నైపుణ్యంతో కూడిన పనులు నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం దాగా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ పట్టించుకోకపోవడం ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణాల విస్తీర్ణం, జనాభా పెరుగుదల దృష్ట్యా కార్మికులను పెంచడం లేదన్నారు. సమ్మెతోనైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిద్దయ్య, పెద్ద మంగమ్మ, తిరుపతమ్మ, అంజనేయులు రవికుమార్, వై. వెంకటరమణ, రమణమ్మ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** మున్సిపల్ కార్మికులు ఎనిమిదవ రోజు సమ్మెలో పురపాలక కార్యాలయం ఎదుట మెడకు ఉరి తాళ్లు వేసుకుని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సి. హెచ్.ఓబయ్య, లక్ష్మీదేవి, ప్రసాద్, రమణ పాల్గొన్నారు. **నిర్లక్ష్య ధోరణి విడనాడాలి :** పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు అన్నారు. పురపాలక కార్యాలయం వద్ద ఎనిమిది రోజులుగా పారిశుధ్య కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యవంతుడిగా ఉండటంలో ప్రధాన భూమిక పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వారి న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



రాయచోటి : డప్పులు వాయిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



ఎస్ఎస్ఎ ఉద్యోగుల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సమగ్ర శిక్ష పరిధిలోని మండల విద్యా శాఖ కార్యాలయం, కెజిబిల లో విధులు నిర్వర్తించే వివిధ విభాగాల ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద చేప ట్టిన నిరవధిక దీక్ష శిబిరాన్ని మంగళవారం ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సందర్శిం చారు. ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, మినిమం ఆఫ్ టైం స్కేల్, హెచ్‌ఆర్‌ఎ, డిఎ అమలు చేసి వేతనాలు పెంచాలని ప్రస్తుతమున్న పార్ట్ టైం విధానాన్ని రద్దుచేసి ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగులు కోరారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చి మినిమం ఆప్షనల్ వేతనాలు పెంచాలని, రూ.10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్; గ్రాట్యూటీ కల్పించాలని డిమాండ్ చేశారు. సామాజిక భద్రత పథకాలు ఇపిఎఫ్, ఇఎస్ఐ కార్డు సదుపాయాలను కల్పించాలన్నారు. ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవులు మంజూరు చేయాలని, మెరుగైన హెల్త్ స్కీమ్ అమలు చేయాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ విద్యా శాఖ లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సేవలు అభినందనీయమన్నారు. అమ్మ ఒడి, నాడు నేడు, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక తదితర పథకాలును ముందుకు తీసుకెళ్లటంలో మీ పాత్ర చాలా కీలకమని, మీరు తెలియజేసిన సమస్యలను విద్యా శాఖ మంత్రి, స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం అందేలా చేస్తామని హామీ ఇచ్చారు.

'అక్షర వాణి' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -రాయచోటి

రాయచోటి డైట్ కళాశాల అధ్యాపక బృందం రచించిన అక్షర వాణి మాస పత్రిక పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం కడప జిల్లా విద్య శాఖాధికారి, డైట్ కళాశాల ప్రిన్సిపల్ వై రాఘవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సంద్భంగా అయన మాట్లాడుతూ అక్షర వాణి మాస పత్రికలో కడప జిల్లా అస్తిత్వం, చరిత్ర, సంస్కృతి సాహిత్య వైభవాన్ని అందరూ తెలుసుకోవాలని, ఉపాధ్యాయులు కాలంతోపాటు మారుతున్న సాంకేతికత, సృజనాత్మకత, మూల్యాంకనం సృజనాత్మకత ఆలోచనలు పంచుకోవడానికి మాధ్యమంగా పనిచేస్తుందని చెప్పారు. బోధన అనేది జీవితకాల ప్రక్రియ దీనిని మెరుగు పరచుకోవడానికి ఉపాధ్యాయులు తమ బెస్ట్ ప్రాక్టీస్‌ను అక్షర వాణి మాసపత్రిక ద్వారా తెలియజేయడానికి అవకాశముందని తెలిపారు. ఉపాధ్యాయులకు అవసరమైన బోధన అభ్యసన సామగ్రి, శిక్షణ, వర్క్ షాప్‌లు సంబంధించిన వివరాలు ఇందులో పొందు పరిచారని చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అజయ్ కుమార్, డైట్ అధ్యాపకులు శివ భాస్కర్, రెడ్డప్ప రెడ్డి, శ్రీదేవి, జాఫర్, అసద్, నాగరాజు, నాగేశ్వరరావు, రెడ్డయ్య, పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డైట్ కళాశాల ప్రిన్సిపల్ రాఘవరెడ్డి

'వ్యవసాయ పంట రుణాలు విరివిగా ఇవ్వాలి'

ప్రజాశక్తి - రాయచోటి

రైతులకు వ్యవసాయ పంట రుణాలు విరివిగా మంజూరు చేయాలని కలెక్టర్ గిరిష బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో కలెక్టర్ గిరీష, డిఎల్‌టిసి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024-25 సంవత్సరానికి సంబంధించి వరి పంటకు ఎకరాకు 47 వేలు పంట రుణం మంజూరు చేయాలన్నారు. వేరుశనగ పంటకు రూ.36 వేలు, అరటి మొదటి రకం రూ.1.25 లక్షలు రెండవ రకానికి రూ.70 వేలు, బొప్పాయి పంటకు ఎకరాకు రూ.80 వేలు, వంకాయ పంటకు రూ.40 వేలు, పొటాటో పంటకు రూ.50 వేలు, ఉల్లిగడ్డ పంటకు రూ.46 వేలు, టమోటా పంటకు రూ.80 నుంచి లక్ష వరకు రుణం మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బ్యాంకర్లు పైన నిర్దేశించిన రుణాలు రైతులకు మంజూరు చేసి వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని ఇందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు అర్హత పొందిన లబ్ధిదారులకు వెంటనే రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను కలెక్టర్ ఆదేశించారు. యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అర్హత మేరకు రుణాలు మంజూరు చేసి ఉపాధి కల్పనకు తోడ్పాటును అందించి జిల్లా అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వరరెడ్డి, అగ్రికల్చర్ జెడి చంద్రనాయక్, పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిళ్లై పాల్గొన్నారు.

నేటి నుంచి రెండో విడత ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-మదనపల్లి : ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత ఇంటింటి సర్వే కార్యక్రమం బుధవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమీల తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని, ప్రత్యేక మెడికల్ క్యాంపులు కలవని ప్రజలు ఇందులో పాల్గొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికుల సంక్షేమమే లక్ష్యం : 'చమర్తి'



బియ్యం బస్తా పంపిణీ చేస్తున్న జగన్‌మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పారిశుధ్య కార్మికుల సంక్షేమమే టిడిపి లక్ష్యమని, వారికి తాము అన్ని విధాల అండగా నిలబడతామని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలిపారు. ఎనిమిది రోజులుగా సమ్మెబాట పట్టిన పారిశుధ్య కార్మికులను ఆయన మంగళవారం పరామర్శించి, సంఘీభావం తెలిపారు. పండుగ సమీపిస్తున్న వేళ కార్మికులు పడుతున్న అవస్థలు చూసి చలించిపోయిన ఆయన తన కార్యాలయంలో 92 మంది పారిశుధ్య కార్మికులకు 25 కిలోల బియ్యం బస్తాలుతో పాటు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా మరచిపోయారన్నారు. కార్మికులకు అండగా నిలబడిన ఘనత టిడిపిదేనని, గతంలో కూడా చంద్రబాబు నాయుడు పాలనలో వారికి రూ.6 వేలు వేతనం పెంచారని గుర్తు చేశారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ కార్మికులు ఎనిమిది రోజులుగా పండుగ, పబ్బం అనుకోకుండా రోడ్డులెక్కి సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి కనీస చలనం కూడా లేదని మండిపడ్డారు. రాష్ట్రం సుందరంగా ఉండాలన్నా, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నా ప్రధాన భూనిత పోషించేది పారిశుధ్య కార్మికులేనని, వారి కష్టాలు, న్యాయమైన డిమాండ్లు పెడచెవిన పెడితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని, తమ ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పాలసేకరణ కేంద్రాలు ఏర్పాటు : గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

పాడి రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకొని అమూల్‌కు పాల సేకరణ 90 శాతం జరిగేటట్లు చూడాలని కలెక్టర్ గిరిష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డితో కలిసి జిల్లాలో పాల సేకరణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమూల్‌కు పాల సేకరణ 90 శాతం పక్కాగా జరిగేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి పాడి రైతులకు వివరించాలన్నారు. పాల సేకరణ కోసం అధికా రులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధుల సహకారంతో జగనన్న పాలవెల్లువ ప్రాముఖ్యతను పాడి రైతులకు తెలియజేసి అమూల్‌కు పాలు పోసే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. పాడి పశువులు ఆరోగ్యంగా ఉండి ఎక్కువ పాలు ఇచ్చేందుకు నాణ్యమైన దాన, మినరల్ మిక్సర్, కాల్షియం మొదలైన ఇన్పుట్స్ పాడి రైతులకు ఇవ్వాలన్నారు. పాల సేకరణ కేంద్రాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త, ప్రభుత్వ విప్, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రోత్సాహకాలపై పాడి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎక్కువమంది వ్యవసాయం కంటే పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని పాడి పరిశ్రమ అభివృద్ధికి సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జగనన్న పాలవెల్లువ అమూల్ వచ్చిన తర్వాత పాలు పోసే పాడి రైతులకు పాల రేటు పెంచడం జరిగిందన్నారు. జిల్లాలోని పాడి రైతులందరూ అమూల్‌కు పాలు పోసి ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందేటట్లు చూడాలన్నారు. గాలివీడు మండలంలో గోరాన్ చెరువు, సంబేపల్లి మండలంలో దేవపట్ల, శెట్టిపల్లె రాయచోటి మండలంలో గొర్లముదివేడు గ్రామాలలో వెంటనే బిఎంసిలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మండలంలో ఒక బిఎంసియు తప్పక ఉండేటట్లు చూడాలన్నారు. రాయచోటి మండలంలో ఏకిలివంకపల్లె గ్రామంలో బిఎం సియు నిర్మాణానికి వెంటనే ప్రతిపాదన పంపాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం, గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెసి ఫర్మన్ అహ్మద్, పశువర్ధక శాఖ జెడి గుణశేఖర్ పెళ్లై, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే, జెసి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల

జనం కోసమే జీవితం అంకితం : 'చింతల'

ప్రజాశక్తి-పీలేరు : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జీవితం జనం కోసమే అంకితం చేస్తున్నారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం వారు పట్టణంలోని ఫైర్ స్టేషన్ వీధి, కావలిపల్లి ఎలిమెంటరీ స్కూల్ రోడ్డు, ఎల్లమంద క్రాస్‌లలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటి సత్వర పరిష్కారానికి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి సతీష్‌రెడ్డి, పీలేరు సర్పంచ్ షేక్ జీనత్ షఫీ, వైసిపి యువ నాయకులు జివి రాకేష్‌రెడ్డి, ముస్లిం మైనారిటీ జనరల్ సెక్రటరీ హుమయూన్, వైసిపి ప్రధాన కార్యదర్శి గుర్రం సురేందర్ రెడ్డి, యూత్ నాయకులు జావిద్, పశ్చిమ రాయలసీమ ఉమ్మడి జిల్లాల జోనల్ మహిళా ఇన్‌ఛార్జి మహిత ఆనంద్, ఎపి టూరిజం బోర్డు సభ్యులు షేక్ షాకీర్, పంచాయతీ ఇఒ ప్రసాద్‌రెడ్డి, పాల్గొన్నారు.



పశువులకు టీకాలు వేస్తున్న వైద్యులు

గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పశువులలో వచ్చే గాలికుంటు వ్యాధికి టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని పశుసంవర్ధక శాఖ రాజంపేట ఉప సంచాలకులు డాక్టర్ వై.విజయ్‌భాస్కర్‌రావు తెలిపారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించి పశువులకు టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన పాల దిగుబడి తగ్గిపోవడంతో రైతులు అధికంగా నష్టపోతారని, రాజంపేట డివిజన్ పరిధిలో రెండు మూడవ తేదీలలో ఏడు మండలాల్లోనూ టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కే.ప్రతాప్, జెబిఒం .వరదయ్య, బి.హరిబాబు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-రామాపురం

అన్ని దానాల కెల్లా అన్నదానం గొప్పదని రామపురం జడ్‌పిటిసి మాసన వెంకటరమణ పేర్కొ న్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీ ప్రేమాలయంలో మంగళవారం తన తండ్రి మాసన రెడ్డయ్య వర్ధంతి సంద ర్భంగా తల్లి గంగులమ్మ, సోదరుడు విజయలు నరసింహులు ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృదులకు ఇటువంటి సేవా కార్యక్రమాలు సంతోషంగా ఉంద న్నారు. డబ్బులు వృధా చేయకుండా ఆశ్రమాలలో సేవా కార్యక్రమాలు చేయడం మంచి కార్యక్రమమని అన్నారు. కార్యక్రమంలో చెన్నారెడ్డి, ఆశ్రమ మేనేజర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ సురేంద్రనాథ్ కోరారు. మంగళవారం వికసిత్ భారత సంకల్పయాత్రను గోపిదిన్నె, కొటాల గ్రామపంచాయతీలలో ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మనోహర్‌గౌడ్ ఆధ్వర్యంలో సంకల్పయాత్ర సమావేశాలు నిర్వహించారు. అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్, స్ప్రే మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎపిఒ అంజనప్ప, ఎఒ అశోక్ కుమార్, సుజాత, అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో బుధవారం జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్ర మానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు ఎంపిడిఒ సురేంద్రనాథ్ తెలిపారు. మండలంలోని పింఛన్ దారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెంచిన రూ.3వేలు పింఛన్ పంపిణీ చేస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్దిదా రులు పాల్గొనాలన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు వినతులు

ప్రజాశక్తి-కడప అర్బన్

బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా పోరాడి ఉరికంబం ఎక్కిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, మహా దాతగా పేరుగాంచిన బుడ్డా వెంగళరెడ్డి కాంస్య విగ్రహా లను నగరంలో ఏర్పాటు చేయాలని రేనాటి సూర్యచంద్రుల విగ్రహా ఏర్పాటు కమిటీ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మాసన ఇన్ హోటల్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర సుంద రీకరణ భాగంగా కూడళ్లను అభివృద్ధి చేయడం అభినందనీయమన్నారు. జంక్షన్లలో పక్షుల బొమ్మలకు బదులు జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తెచ్చిన ఉయ్యాలవాడ, బుడ్డా విగ్రహాలు ఏర్పాటు చేయడం భావితరాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. నగరంలోని రైతు బజారు, ఐటీఐ సర్కిల్, కలెక్టరేట్‌కు వెళ్లే చోట ఉన్న రాజీవ్‌మార్గ్ ప్రవేశించే ప్రాంతం, బిల్టప్ సర్కిల్ లాంటి ప్రదేశాల్లో ఏదో ఒకచోట విగ్రహాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు. విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ ఈనెల 7న మేయర్ సురేష్‌బాబు, కార్పొరేటర్లు, కమిషనర్, డిప్యూటీ సిఎం అంజద్‌బాషా, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రతిపక్ష పార్టీల నేతలను కలిసి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించామన్నారు. ఈనెలలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశంలో ఈ మేరకు తీర్మానం ఆమోదించాలని విన్నవించారు. లేని పక్షంలో ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ మాసన కె.చిన్నపరెడ్డి, వైదియా పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీచైర్మన్ చంద్రమోళీశ్వరరెడ్డి పాల్గొన్నారు.



రేషన్ పంపిణీని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ప్రతి ఇంటికీ రేషన్ అందించాలి

ప్రజాశక్తి-వల్లూరు

ప్రతి ఇంటికి రేషన్ బియ్యం అందేలా చూడాలని మండల రెవెన్యూ అధికారులను ఆర్‌డిఒ మధుసూదన్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని వల్లూరు గ్రామంలో రేషన్ సరఫరా వాహనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటికి రేషన్ అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందుబాటులో ఉంచి అందించాలన్నారు. ప్రతి ఇంటికి రేషన్ బియ్యం తప్పక చేరుకోవాలని రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. లబ్ధిదారులు రేషన్‌ను సద్వినియోగం చేసు కోవాల ని సూచించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువలు కలిగిన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తోందని వీటిని ఎవరు అమ్మకూడదని అన్నారు. లబ్ధిదారులు ఎవరైనా అమ్మితే వారి రేషన్ కార్డులు రద్దు చేస్తామని అన్నారు కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
E P No: 1/2020 in O.S. No.137/2008
ఎస్.కె.పూల మాబీబుల్లా .....డి.హెచ్.ఆర్
వర్సెస్
1.డి.వెంకట సుబ్బయ్య పోతి వారసులు [illegible] 2. డి శివ తండ్రి లేట్ డి. వెంకట సుబ్బయ్య, [illegible] తాలూకా & మండలం, అన్నమయ్య జిల్లా..వగైరాలు.
......3,4 రెస్పాండెంట్లు/ జె.డి.ఆర్ 3,4లు
3,4 జె.డి.ఆర్ లకు నోటీసులు
[illegible] O.S.137/2008లో [illegible] E.P.1/2020 [illegible] 05-01-2024 [illegible]
//జె ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
టి రఘునాథ్ రెడ్డి,
అడ్వకేట్
రాజంపేట

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం జగన్ :'గడికోట'

ప్రజాశక్తి-రామాపురం

పేదింటి పెద్దకొడుకు సిఎం జగన్ అని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో జరిగిన పెన్షన్ల పెంపు, నూతన పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు. మాజీ ఎంపిపి గడికోట జనార్ధనరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అవ్వా తాతలకు రాసిన లేఖను శ్రీకాంత్‌రెడ్డి చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిసందెలో ఆసరా కోసం ఎదురు చూసే అవ్వాతాతలకు సిఎం అండగా నిలుస్తున్నారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒకరు చనిపోతే కానీ మరోకరికి పింఛన్ ఇచ్చేవారు కాదని తెలిపారు. వైఎస్ఆర్ సాచురేషన్ పద్ధతిలో అర్హులైన వారందరికీ పింఛన్‌లను మంజూరు చేశారన్నారు. జగన్మో హన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి సంవత్సరానికి రూ.250 నేటికి రూ.3వేలు పెంచి మాట నిలబెట్టుకున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం దిగిపోయే సమయంలో రాష్ట్రంలో 39 లక్షల పింఛన్ దారులకు రూ.400 కోట్లు మాత్రమే అందించేవారని, వైసిపి పాలనలో 66.34 లక్షల మందికి పెన్ష న్లను ఇస్తున్నామని, నెలకు రూ.1900కోట్లు పింఛన్ రూపంలో అంది స్తున్నారన్నారు. మండలంలో నాలుగు వేలకు నూతన పక్కా గృహాలు ను మంజూరు చేయించామని తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగ పెన్షన్ల పెంపు నూతన పెన్షన్లు అందు తుండడం సంతోషంగా ఉందన్నారు.



రాయచోటి: వృద్ధులకు పింఛన్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

కార్యక్రమంలో మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, జడ్‌పిటిసి మాసన వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, వైస్ ఎంపిపిలు, రవి శంకర్‌రెడ్డి, బాబు, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఆంజ నేయులు, సర్పంచ్‌లు నాగభూషన్ రెడ్డి, వెంకటరెడ్డి, మునీర్, ముక్కోటి బసిరెడ్డి, ఆంజనేయులు, యశోధమ్మ, ఖాదర్‌వలీ పాల్గొన్నారు. **పుల్లంపేట :**ఎంపిడిఒ కార్యాలయంలో రూ.3వేలు ఫించన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీని వాసులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హాయంలో అర్హత ఉన్నా పింఛన్ రావాలంటే నరకంగా ఉండేదని, నేడు అటువంటి పరిస్థితి లేదని అర్హుల ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని అన్నారు. దేశంలో మూడు వేలు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. ఓబులవారిపల్లె మండలానికి 6799 మంది పింఛన్‌దారులకు రూ.1.80 కోట్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం పెంచిన పింఛన్‌ను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సాయికిషోర్‌రెడ్డి, ఎంపిపి చెర్ల నాగమ్మ, వైస్ ఎంపిపి సుమిత్ర, సర్పంచ్ జైపాల్ రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్‌రెడ్డి, ఎంపిటిసి రోహిణి, కుమార్‌రెడ్డి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



రైల్వేకోడూరు : పెంచిన పింఛన్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

పశు వైద్యుల్లేక..మూగజీవాల మృత్యువాత

- గురప్పగారిపల్లెలో కోడె దూడ మృతి

ప్రజాశక్తి-వీరబల్లి

మండల కేంద్రమైన వీరబల్లిలో పశువైద్యులు లేక పశువులు విలవిలాడుతున్నాయి. మండల కేంద్రం అయినప్పటికీ ఇన్‌ఛార్జిలనే కొనసాగిస్తుండటంతో ఏదైనా పశువులకు వ్యాధుల సంభవిస్తే చూసేవారు లేరని ఆయా గ్రామాల పశువుల కాపరులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో పశువులకు వ్యాధుల సంభవిస్తే ఇన్‌ఛార్జిలకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చినా వారు వచ్చే సమయానికి విలువైన పశు వులు ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గురప్పగారిపల్లి పంచా యతీలో బొబ్బలతో సమయానికి చికిత్స అందగా రూ.60 వేలు విలువైన కోడెదూడ మృతి చెందిందని గురప్పగారిపల్లె పాడి రైతు పేర్కొన్నారు. చికిత్సల కోసం వేచి చూసినా లాభం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వీరబల్లిలో పశువైద్యశాలలో రెగ్యులర్ వైద్యులు ఉంటే సకాలంలో పశు వులకు చికిత్సలు అందేవని పశువుల పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సచివాల వ్యవస్థలో అన్ని శాఖలకు సంబంధించిన అధికా రులు ఉంటారని, మండలంలో కొన్ని శాఖలకు సంబం ధించిన అధికారులు లేరని అన్నారు. గుర్రప్పగారిపల్లి పంచాయతీలో ఇదే పరిస్థితి నెలకొం దని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మండల కేంద్రమైన వీరబల్లిలో పశువైద్యాధికారిని నియ మించి పశువులను కాపాడాలని కోరారు.



వైద్యం అందక మృతి చెందిన కోడెదూడ

గోదాములో డిసిఎస్‌ఒ ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలోని పౌరసరఫరాల గోదాము, డీలర్ షాపులలో జిల్లా పౌరసరఫరాల అధి కారి రఘురాం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని నందివాండ్లపల్లి, లక్కిరెడ్డిపల్లిలోని బాబు చౌకదుకాణంలో పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్ధిదా రులకు ప్రభుత్వం అందిస్తున్న పోషక విలువలు కలిగిన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తోందని వీటిని ఎవరు అమ్మకూడదని, లబ్ధిదారులు ఎవరైనా అమ్మితే రేషన్ కార్డులు రద్దు చేస్తా మని అన్నారు. మంజుల డెకరేషన్ షాప్ నిర్వాహకులు గృహాలకు వినియోగించే వంటగ్యాస్ సిలిండర్ నుంచి ఐదు కేజీల సిలిండర్ గ్యాస్ నింపడాన్ని గుర్తించి గ్యాస్ సిలిండర్ సీజ్ చేసి వారిపై కేసు నమో దు చేస్తున్నట్లు తెలిపారు.



గోదాములో సరుకులను పరిశీలిస్తున్న రఘురాం

క్రీడలతో మానసిక ఉల్లాసం : సర్పంచ్



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న ఆయేషా

ప్రజాశక్తి-కలికిరి

స్థానిక మండలంలోని పల్లవోలు గ్రామపంచాయతీ గడిలో ఉర్దూ హైస్కూల్లో ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు విద్యార్థులుచే విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పల్లవోలు గ్రామ పంచాయతీ సర్పంచ్ బిబి.ఆయేషా పాల్గొన్నారు. క్రికెట్, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్ర మాల్లో స్కూల్ చైర్మన్ షమీవుల్లా, సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ మైనార్టీ సీని యర్ నాయకులు జుబేర్‌అహ్మద్, వైసిపి యూత్ నాయకులు జునేద్ అహ్మద్, ఇస్తాయాక్ అహ్మద్, సచివాలయ కన్వీనర్ నూరు, పంచాయతీ కార్యదర్శి రెడ్డిప్రసాద్, పిఇటి ముబారక్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **తంబళ్లపల్లె :** మండలంలోని గోపిదిన్నె గ్రామ సచివాలయ పరిధిలోని క్రీడాకా రులకు మంగళవారం గోపిదిన్నె ఉన్నత పాఠశాల మైదా నంలో ఆడదాం ఆంధ్ర ఆటల పోటీలు జరిగాయి. పీడీ మొగల్ బాషా, పిఇటిలు చలపతిరెడ్డి, రాజీవ్, ఈశ్వరమ్మల ఆధ్వ ర్యంలో క్రికెట్ పోటీలు జరిగాయి. మూడు టీమ్‌లు క్రికెట్ పోటీలలో పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గట్టు పంచాయతీలో నిర్వ హించిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలతో ప్రవేశపెట్టి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలి పారు. సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకు తీసుకెళ్లిన ఘనత సిఎం జగన్‌దేనని కొనియాడారు.అనునిత్యం ప్రజల సంక్షే మం కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శంకరయ్య, వైసిపి మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, వైసిపి పట్టణ కన్వీనర్ సి.ఆర్.చిన్నికృష్ణ, ప్రభుత్వ ఆస్పత్రి డైరెక్టర్ కల్యాణ్ కుమార్‌రెడ్డి, సచి వాలయం కన్వీనర్ చాంద్‌భాషా, జివి.రామకృష్ణ, కో-ఆప్షన్ మెంబర్ నాసర్, సోషల్ మీడియా కూకన్ విన్నర్ తన్వీర్, టి.జనార్ధన్, అధికారులు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

రెండు నెలల్లో పనులు పూర్తి : ఎంపీ

ప్రజాశక్తి-కాశినాయన : మండలంలో ఎడమ కాలువ నుంచి వరి కుంట్ల చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను రెండు నెలల్లో పూర్తి చేయిస్తామని కడప ఎంపీ అవి నాష్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.16 కోట్లతో మంజూరైన లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఎంతో పట్టుదలతో ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపడుతోందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులున్నా ప్రజలు, రైతుల అభివృద్ధి కోసం ఇలాంటి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఎడమ కాలువ 32వ కిలోమీటర్ దగ్గర లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వరికుంట్ల చెరువు నుంచి బాల య్యపల్లె, గొంటు వారిపల్లె, గంగనపల్లె చెరువులకు నీరు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కడప మేయర్ సురేష్ బాబు మాట్లా డుతూ టిడిపిహయాంలో బ్రహ్మ సాగర్ ప్రాజెక్టు విషయంలో ఏ ఒక్క రూపా యి కూడా ఖర్చు చేయలేదని అన్నారు. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధా మాట్లాడుతూ కొందరు టిడిపి నాయకులు పాదయాత్రలో వైసిపిలో అభివృద్ధి శూన్యమని చెప్పటం సరైందని కాదని పేర్కొన్నారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేసే లిఫ్ట్ ఇరిగేషన్‌కు శ్రీ అవధూత కాసినాయన పేరు, కలస్పాడు మండలంలో ఏర్పాటు చేసే లిఫ్ట్ ఇరిగేషన్‌కు డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి పేరు నామ కరణం చేయాలని రెనానేజ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ చిత్త విజయప్రతాపరెడ్డి, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. **విశ్వనాథరెడ్డిని కలిసిన ఎంపీ, మేయర్ :** వైసిపి మండల కన్వీనర్ నల్లేరు విశ్వనాథరెడ్డిని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు పోరుమామిళ్లలోని ఆయన స్వగృహంలో ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గ వైసిపి రాజకీయ స్థితిగతులు క్లుప్తంగా అడిగి తెలుసుకున్నారు. బద్వేల్ రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకొన్నారు. బద్వేల్‌లో ఏ విధంగా ఏమి చేస్తే పార్టీ బలపడుతుంది అని చర్చించినట్లు తెలిసింది. ముందుగా ఎంపీ అవినాష్‌రెడ్డిని విశ్వనాథరెడి, ఆయన అనుచరులు శాలువతో సన్మానించారు కార్యక్రమంలో గంగనపల్లె సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి మరికొంతమంది కాశినాయన, పోరుమామిళ్ల మండలాల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

లింక్ డాక్యుమెంట్స్ పోయినది

కడప జిల్లా ఒంటిమిట్ట మండలం పెద్దకొత్తపల్లికి చెందిన కొత్తపల్లి వెంకటసుబ్బయ్య గారి కుమారుడనైన కొత్తపల్లి వెంకటేశ్వర్లు అను నేను యం.వెంకట ప్రసాద్ గారి నుండి విక్రయించిన RCC ఇల్లు డో.నెం: 1/61, కల్లా వీధి, ఒంటిమిట్ట కు సంబందించిన లింక్ డాక్యుమెంట్ 709/2021 మరియు 100/2022 జారి పోయినవి ఎవరికైనా దొరికినచో పై చిరునామాకు తెలుపగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

అన్నమయ్య జిల్లా,రాయచోటి మండలం,కొత్తపల్లి ప్రాంతానికి చెందిన షేక్ హస్సన్ అహమ్మద్, తండ్రి షేక్ నజీర్ అహమ్మద్‌కు చెందిన **V9444917** నెంబరు గల పాస్పోర్ట్ పోయినది. 29/12/2023 తేదీ రాయచోటి బస్టాండ్ నుండి ఆటోలో వెళుతున్న క్రమంలో ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోగొట్టుకున్నాను దొరికినచో తెలుపగలరు. **షేక్ హస్సన్ అహమ్మద్, తండ్రి షేక్ నజీర్ అహమ్మద్ డోర్.నెంబర్.18/12,కొత్తపల్లి, రాయచోటి మండలం,అన్నమయ్య జిల్లా. సెల్. 9059799780.**



బాధితులకు చెక్కును అందిస్తున్న సాయివికాస్‌రెడ్డి

వైద్యం కోసం ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండల పరిధిలోని శంకరాపురం గ్రామానికి చెందిన దక్షరాజు దుర్గరాజు కుమారుడు బ్రెయిన్ సంబంధిత చికిత్స కోసం ముక్కా రుపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి రూ.20వేలు ఆర్థిక సాయం చేశారు. నియోజకవర్గ అన్ని మండలాల్లో ఏ సమస్య వచ్చినా నేనున్నాని అపన్న హస్తం అందిస్తూ దాతృత్వం చాటుకుంటున్నారని సాయివికాస్‌రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. కొనియాడారు. కార్యక్రమంలో బత్తిన వేణు గోపా ల్‌రెడ్డి, ముక్కావారిపల్లి సర్పంచ్ అరవశ్రీధర్, సాలవ రమణరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐ మధు

నేరాలు పూర్తి స్థాయిలో అరికట్టాలి : సిఐ

ప్రజాశక్తి-ములకలచెరువు

ములకలచెరువు సర్కిల్ పరిధిలో నేరాలు పూర్తిస్థాయిలో అరికట్టాలని సిఐ తమ్మిశెట్టి మధు సూచించారు. మంగళవారం సిఐ సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల ఎస్‌ఐలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామాల్లో అమాయక ప్రజలు ఆన్‌లైన్ మోసాలు, చీటింగ్ లతో మోసపోతున్నారని, దొంగత నాలు, కోడి పందాలు, పేకాట నియంత్రించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కలిగించి నేరాలు నియంత్రణకు కృషి చేయాలని సిఐ, ఎస్‌ఐలను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు గాయత్రి, రవీంద్ర, లోకేశ్వర్‌రెడ్డి, రామాంజ నేయుడు పాల్గొన్నారు.

4 నుంచి యోగా బ్యాచ్ ప్రారంభం

కడప అర్బన్: పటేల్ రోడ్డులోని ఉన్న మిత్రయోగా సెంటర్‌లో ముప్పై రోజుల పాటు నిర్వహించబడే యోగా శిక్షణ కొత్త బ్యాచ్‌ను ఈనెల 4 నుంచి ప్రారంభిస్తున్నట్లు యోగా నిపుణులు డాక్టర్ కల్పన డాక్టర్ రంగనాథరెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో రోగనిరోధక శక్తిని పెంచు కోవ డానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి, అధిక బిపి, డయాబెటిస్, ఒబెసిటి వంటి దీర్ఘ కాలిక సమస్యల నివారణకు, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచు కోవడానికి అవసరమైన యోగా సనాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారాలు, షట్ క్రియలు, ధ్యానం వంటి యోగ ప్రక్రి యలను శాస్త్రీయంగా సాధన చేయి స్తామని తెలిపారు. ఈ శిక్షణ ఉదయం 6 గంటల నుంచి 7.15 గంటల వరకు మొదటి బ్యాచ్, ఉదయం 8.30 గంటల నుంచి 10 గంటల వరకు మహిళలకు రెండో బ్యాచ్ ఉంటుందని పేర్కొన్నారు. వివరములకు 9848861206 నంబ ర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

ఆర్థిక బకాయిలు చెల్లించని ప్రభుత్వం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఉద్యోగ, ఉపాధ్యాయలకు రావలసిన ఆర్థిక బకాయిలు చెల్లించ కుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని ఎస్‌టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సందిళ్ల సుబ్బరాజు తెలిపారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎస్‌టిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యో గులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ఈ ప్రభుత్వం ఒత్తిడి మాత్రం మిగిల్చిందని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను ఎవరు అమలు చేస్తారో వారికే ఉద్యోగులు మద్దతిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు గుర్రప్ప, కొండారెడ్డి, హరిరామకృష్ణ పాల్గొన్నారు.

క్రైం కార్నర్

నాటుసారా నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు..మండలంలోని ముష్టూరు పంచాయతీ దిగువపల్లి సమీపంలో కృష్ణమూర్తి కుమారుడు మంజునాథ్ అనే వ్యక్తి నాటుసారాను తీసుకువచ్చి అమ్ముతున్నట్లు సమాచారం అందిందన్నారు. ఆ సమాచారం మేరకు మంగళవారం నాటూారా విక్రయ స్థావరంపై దాడి చేసి మంజునాథ్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మండలంలో నాటుసార తయారీ, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది రాజేష్, శివ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ పి.రామకృష్ణ తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల మేరకు..మంగళవారం రెడ్డివారిపల్లి పంచాయతీ పిట్టావాండ్లపల్లి సమీపంలో కొంతమంది పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. స్థానిక పోలీసులు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి నలుగురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి రూ.2,300లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేస నట్లు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ శివరామకృష్ణ, కానిస్టేబుల్ రాజేష్, రెడ్డిబాషా పాల్గొన్నారని పేర్కొన్నారు.

ఆటో బోల్తా : పలువురికి గాయాలు

ప్రజాశక్తి-రామసముద్రం

ఓం శక్తిభక్తులు ప్రయాణిస్తున్న ఆటోబోల్తా పడి పలువురికి గాయా లైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండ లంలోని ఆర్.నడింపల్లి పంచాయతీ జంగాలపల్లి గ్రామానికి చెందిన ఓంశక్తి మాల ధరిం చిన మహిళలు ప్రయాణిస్తున్న ఆటో పెద్దకురపల్లి పంచాయతీ తిరు మల రెడ్డిపల్లి సమీ పంలోని మారెమ్మ ఆలయం వద్ద ఆటో బోల్తాపడి ఓం శక్తి మహి ళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు హుటాహుటినా పిహెచ్‌సికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం ముగ్గురిని మదనపల్లి, తిరుపతికి ఆసుపత్రికి వైద్యాధికారిని లీల రెఫర్ చేసినట్లు తెలిపారు.



ప్రమాదంలో గాయపడిన మహిళలు